

## నూతన చైర్మన్‌గా ఎన్నికైన స్వప్నకు సత్కారం

**ప్రజాపక్షం/మక్తల్:** మక్తల్ మండలంలోని మంతన్ గౌడ్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన చైర్మన్‌గా ఎన్నికైన స్వప్నను శాలువాతో సత్కరించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా వారు పాఠశాలను తనిఖీ చేశారు. పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్యనాయకుల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ ఉండవల్లి :** బంజారా ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజు జయంతి సందర్భంగా బంజారా సోదరులు ఘనంగా ఆయన వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోనూ ఆయన చిత్రపటానికి పూల మాలవేసి వేడుకను జయప్రదం చేశారు. ఫిబ్రవరి 15 న అనంతపురం జిల్లా రాంజీ నాయక్ తండాలో జన్మించినట్లు చిన్నప్పటినుంచి సేవ భావం కలిగిన వ్యక్తి అని కొనియాడారు.




## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సభ్యురాలు భవానీ

**ప్రజాపక్షం/బిజినేపల్లి:** ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సభ్యురాలు భవాని కోరారు. మండలంలోనే పాలెంలోని ప్రభుత్వ వెంకటేశ్వర ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాలలో శనివారం రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించి మాట్లాడారు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్ష చేపకుండా వారిని చేరదీయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా వారిని విద్యార్థులు చైతన్యపర్చాలని తెలిపారు. వివాహేతర సంబంధాలకు దూరంగా ఉండాలని, ఒకే సిరంజిని ఎక్కువ మంది ఉపయోగించకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక అవగాహన కల్గిఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, అధ్యాపకులు నాగరాజు, సుష్మ, శివ, రాధాకుమారి, స్వప్న, మనోజ్, ప్రవళిక, రమ్య తదితరులు ఉన్నారు.

## 17న మహిళా జాబ్‌మేళా

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** ఐక్యతఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న నిర్వహించే మహిళా జాబ్‌మేళాకు అధికసంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు అనిల్ బాలరాజులు పిలుపునిచ్చారు. ఐక్యతఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో మహిళాజాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్‌సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18నుంచి 30ఏళ్ల మధ్యగల వయసుతోపాటు చదువుకున్నటువంటి యువతులు మహిళలు పదోతరగతి (పాస్/ఫెయిల్), ఇంటర్మీడియట్ , డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, నర్సింగ్ ఏ కోర్సు చదువుకున్న వాళ్లైనా ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగం సాధించాలన్నారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీకి సంబంధించినటువంటి ప్రతినిధులు ఈజాబ్‌మేళాలో పాల్గొంటారని తెలిపారు. కావున మహిళలు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగం సాధించాలని కోరారు.

## 18న బిసి సమగ్ర కులగణన నివేదికపై రౌండ్ టేబుల్ సమావేశం

**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ ప్రతినిధి :** బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్ మహబూబ్ నగర్ నందు బీసీ కులసంఘ నాయకులు, మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘం నాయకులతో బీసీ సమగ్ర కులగణన నివేదిక పై రౌండ్ టేండ్ సమావేశం నిర్వహిస్తున్న టు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు హాజరవుతున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు యం.శ్రీనివాస్ సాగర్ ఒక




ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రధాన హామీ అయినా సమగ్ర కుల గణనను అసమగ్రంగా చేసి బీసీల జనాభాను తక్కువ చేసి చూయించి అగ్రవర్ణాల జనాభాను ఎక్కువ చూయించిన విషయం పై ముస్లింలను బీసీ ముస్లింలుగా చూయించిన విషయాల పై రౌండ్ టేండ్ సమావేశంలో చర్చించుకుంటామన్నారు. బీసీల జనాభాను 19 లక్షలు తక్కువ చేయించి చూపించిన దానిపై, చాలా ఇండ్లలో సర్వే నిర్వహించని వైనంపై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించుకుని భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని ఎం. శ్రీనివాస్ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగి లక్ష్మి కాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి ముదిరాజ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ జి. సత్యనారాయణ సాగర్, బీసీ సమాజ్ సభ్యులు విశ్వనాథ్, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడిపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని నిరసన

**ప్రజాపక్షం / వీపనగండ్ల :** తమిళనాడు రాష్ట్రం, శివగంగ జిల్లా, మేలపిడపూర్ గ్రామానికి చెందిన దళిత యువకుడు అయ్యస్వామిపై దాడి చేసిన యువకులను కఠినంగా శిక్షించాలని కోరుతూ మండల పరిధిలోని గోవర్ధనగిరిలో అంబేద్కర్ విగ్రహం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం , రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి మహబూబ్ పాషా మాట్లాడుతూ ఆగ్రకుల దురహంకారంతో పేద దళిత యువకుడిపై దాడి చేసి చేతు లు నరికిన అగ్రకుల యువకులపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి జీవిత శిక్ష విధించాలని ఇలాంటి కుల దురహంకార సంఘటనలు పునరావృతం కాకుండా పాలకులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయకార్మిక సంఘం గ్రామ కార్యదర్శి శంకర్, డివైఎఫ్ఐ గ్రామ నాయకులు ఖాజాహుస్సెన్, నర్సింహ, చిన్నయ్య, కృష్ణయ్య, తదితరులు యువకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కానివ్వొద్దు

**ప్రజాపక్షం / పాన్‌గల్ :** పాన్‌గల్ మండలం తెల్ల రాళ్లపల్లి గ్రామంలో కోటి రూపాయల విలువ చేసే క్రీడా ప్రాంగణం స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని డిమాండ్ చేస్తూ పాన్‌గల్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ఎర్రజెండాలు, కండువాలు డప్పుల వాయిద్యాలతో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయరాములు, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఫయాజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరాం, గోపాలకృష్ణ, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ తదితరులు మాట్లాడారు.



40 ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు భూమిని సేకరించి పట్టాలు ఇచ్చి 8 గుంట భూమిని ప్రజల అవసరాల కోసం ఖాళీగా పెట్టిందన్నారు. మూడేళ్ల క్రితం ఆ స్థలంలో ప్రభుత్వం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి ప్రాంగణం చుట్టూ చెట్లను నాటారన్నారు. కోటీ రూపాయల విలువైన భూమిపై కన్నేసిన గ్రామానికి చెందిన వ్యక్తులు క్రీడా ప్రాంగణం నేమ్ బోర్డును కూల్చివేసి చెట్లను నరికేసిన ఇంత వరకు వారిపై చర్యలు లేవన్నారు.

సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెల్ల రాళ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ కాకం బాలస్వామి, సిపిఐ మండల కార్యదర్శి దంగు కుర్మయ్య, మండల కురుమయ్య, కమ్మావుల పెంటయ్య, లక్ష్మీ నారాయణ, కురువ హన్మంతు, సహదేవుడు, వెంగలాయిపల్లి బాలస్వామి, పరంధాములు, వేమన్న, శివకాకం, వెంకటమ్మ, కాకం శంకరమ్మ, అంజనమ్మ, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యత ఎప్పుడూ విచ్ఛిన్నం కారాదు

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి:** ఐక్యత ఎప్పుడూ విచ్చిన్నం కారాదు, మీరంతా ఒకే కులం, అది ఉద్యోగుల కులం అయ్యి ఉండాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ ఐడిఓసి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు స్వేచ్ఛగా మాట్లాడుకోడవానికి కూడా వీలు లేకుండా ఉండేదని, నాడు ఉద్యోగుల కోసం, వారి డిమాండకల కోసం పోరాటం చేసే నాయకుల పైన కేసులు నమోదు చేశారని, మీ కృషి లేకుంటే, మీరు సకల జనుల సమ్మెలో భాగస్వామ్యం కాకుంటే, మీ శ్రమ లేకుంటే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేదేనా అని ఆయన ప్రశ్నిం చారు. కాని తెలంగాణ రాష్ట్రం కేవలం ఒక వ్యక్తి పోరాటం, ఒక కుటుంబం చేసిన పోరాటాల చేతనే వచ్చిందని ప్రచారం చేసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ఒక వ్యక్తి కోసమో, ఒక కుటుంబం కోసమో పనిచేయడం అది స్వేచ్చ కాదన్నారు. అలాగే మీ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. నాడు పాలకులకు




పాదాక్రాంతం చేసిన రోజులను చూశామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు అంటే బానిసలుగా మేము భావించడం లేదని, తెలంగాణ పునర్నిర్మాణంలో మిమ్మల్ని భాగస్వాములుగా చూస్తున్నామన్నారు. మీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పైన ఆర్థిక భారం పడుతున్నా, ఆర్థిక పరిస్థితి అంతా బాగా లేకపోయినా, ఉద్యోగులను అర్థం చేసుకుంటున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం నెలా మొదటి తేదీన మీ జీతాలు చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు. మీ సమస్యలను ప్రభుత్వం త్వరలో తప్పకుండా పరిష్కరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్. విజమ్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదరి సిరాజ్ ఖాద్రీ, టిజిఓ నాయకులు కె. వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**బంజారా బిడ్డలకు అండగా ఉంటా**

సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా నిర్వహించిన ర్యాలీ కి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం బంజారా బిడ్డకు విద్యా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె. శేఖర్ నాయక్, ఆర్. శేఖర్ నాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా మెరుగుకోసం నిధులు మంజూరు : ఎడి నవీన్ బాబు

**ప్రజాపక్షం/ ఉండవల్లి :** వేసవిలో విద్యుత్ సౌకర్యార్థం మెరుగుకోసం జోగులాంబ గద్వాల జిల్లాకు 50కోట్లు నిధులు మంజూరైనట్లు అల్లంపూర్ విద్యుత్ శాఖ ఎడి నవీన్ బాబు తెలిపారు. శనివారం అయినా ప్రజాపక్షం తో మాట్లాడుతూ విద్యుత్తు సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్తు లైన్లో మరమ్మతులు అర్థీలు సరిచేయడం పోల్స్ తీగలు పరిష్కరించేందుకు ప్రభుత్వం విధులు మంజూరు చేయనట్లు తెలిపారు. మదగల్లు నుంచి శాత్రర్లకు 9 కిలోమీటర్ల పరిధిలో పనుల కోసం మూడున్నర కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. అల్లంపూరు నియోజవర్గంలోనూ 12:30 కోట్లు నిధులు ఖర్చు చేయనట్లు తెలిపారు. వీలైనంత త్వరలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అల్లంపూర్ సబ్ సెంటర్లు మంజూరుకి ప్రతిపాదనలు . అల్లంపూర్ నియోజకవర్గం లోను విద్యుత్ సమస్యను అధిగమించేందుకు మూడు సబ్ సెంటర్లకు ప్రతిపాదన పంపినట్లు విద్యుత్ శాఖ ఏడి నవీన్ బాబు తెలిపారు. లింగన్నవాయి పుల్లూరు బుక్కాపు రం గ్రామాల్లోని ప్రభుత్వ స్థలయు లేదా రైతులు స్థానికులు కొనుగోలు చేసిన స్థలాల్లో సబ్ సెంటర్ల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు ఆయన తెలిపారు.

## విద్యావ్యవస్థ పటిష్టతకు ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** విద్యార్థులకు దుస్తులు, విద్యా ఉపకారణాల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముందుకెళ్తోందని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి మున్సిపాల్టీ పరిధిలోని



శ్రీనివాసపురం పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, విద్యాభ్యాస్యం ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రానున్న కాలంలో వనపర్తి జిల్లాలో శ్రీనివాసపురానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని జిల్లా మహిళా సమైక్య భవనం సైతం శ్రీనివాసపురం లోనే నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జడ్పీటీసీ గొల్ల వెంకటయ్య, న్యాయవాది తిరుపతయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు

### మాజీ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్

**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి :** గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మహబూబ్ నగర్ పట్టణంలోని క్లాక్ టవర్ లో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిం



చారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రస్తుత తరం మీద ఉందని చెప్పారు. గిరిజనులకి రాజ్యాధికారం కల్పించేందుకు తండాలను కెసీఆర్ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసారని అన్నారు. తన హయాంలో మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని తండాల్లో రోడ్లు, తాగునీటి సౌకర్యం, కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, క్రీడా ప్రాంగణాలు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించినట్లు చెప్పారు.

గిరిజన భవన్, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలంతో పాటు రూ 1.10 కోట్ల నిధులు ఇచ్చి పనులు పూర్తి చేయించినట్లు చెప్పారు. గిరిజన విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక వసతి గృహాలు నిర్మాణం చేసిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ నాయక్, రాంలక్ష్మణ్, కిషన్ పవర్, తదితరులు పాల్గొన్నారు

**బిజినేపల్లిలో :** బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపి వారికి బాట చూపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజు అని నాగర్ కర్నూల్ మార్కెట్



కమిటీ మాజీ చైర్మన్ చైర్మన్ గంగనమోని కిరణ్ అన్నారు. గంగనమోని కిరణ్ మాట్లాడుతూ భారతదేశ ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోసిన సేవాలాల్ మహారాజ్ ఆశయాలను, ముందుకు తీసుకెళ్లాలని కోరారు. గిరిజనుల తమ సాంప్రదాయ పద్ధతిలో కిరణ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమానికి పెద్ద తాండ మాజీసర్పంచ్ మంగ్లీ, మాజీ ఎంపిటీసీలు లక్ష్మి గోపి నాయక్, హోలియా నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ దీప్లా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాల్యా నాయక్, రాంచందర్ నాయక్, రాము నాయక్, రెడ్యానాయక్, బద్యనాయక, పాండు నాయక్, మన్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తిలో :** గిరిజన ఆరాధ్యదైవం శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఎస్టిసెల్స్ రామునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మున్సిపల్ మాజీచైర్మన్ ఎద్మసత్యం పాల్గొని మాట్లాడుతూ బంజారాల ఆరాధ్యదైవం అయినటువంటి సేవాలాల్ మహారాజ్ హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా గిరిజనులు భావిస్తారని, మనిషికి సహాయంచేసి ప్రతిఫలం ఆశించొద్దని సేవాలాల్ మహారాజ్ అన్నారు. అనంతరం సేవాలాల్ మహారాజ్‌ఫొటోకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాటన్‌మిల్ నాయకులు సూర్యప్రకాష్, మాజీచైర్మన్ శ్రీశైలం, మాజీవైస్‌చైర్మన్ షాహెద్, పిఎసిఎస్ డైరెక్టర్ రామునాయక్, నాయకులు, గిరిజన నాయకులు, యువకులు పాల్గొన్నారు.

**వనపర్తిలో :** సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను శనివారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నాగవరం గ్రామ శివారులోని సేవలాల్ భవన్ లలో సాంప్రదాయ బద్దంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా సేవాలాల్ మహరాజ్, మేరం యాడి దేవతకు మహబోగ్ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, ప్రణాళిక సంఘం



ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నారెడ్డి లంబాడి పూజారులు రాజ్ పవార్ , బిక్ష్యానాయక్‌తో కలిసి సాంప్రదాయ బద్ధంగా హోంలో నెయ్యి కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పి. సీతారాం నాయక్ , గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు చంద్రునాయక్ , గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అర్జున్ నాయక్, గిరిజన ఉద్యోగులు, గిరిజన మహిళలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

**పెద్దమందడిలో ......**

మండలం పరిధిలోని చికర్ చెట్టు గ్రామంలో ఘనంగా బంజారా నాయకులు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారా నాయకులను ప్రత్యేక హోదా కింద గుర్తించి బంజారాలను ఆదుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్, రాధాకృష్ణ, హన్మంతు, బద్రునాయక్ , రెడ్యా నాయక్, గణేష్ , తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/వంగూర్ :** గ్రామాలలో మౌలిక సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు. గత సంవత్సరం నుండి గ్రామాలలో సర్పంచులు లేకపోవడంతో మౌలిక సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆయాగ్రామా ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాలలో మౌలిక వసతులపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



## తరగతి గదిలోనే దేశభవిష్యత్తు

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి:** విద్యార్థుల భవిష్యత్తు తరగతిగదులలోనే రూపుదిద్దుకుంటుందని కార్వంగగ్రామవాసి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జగన్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం కార్వంగ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చల్మారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ల్యాబ్ ఇన్ఫర్మేటిక్ సాఫ్ట్‌వేర్ సంస్థ బేగంపేట వ్యవస్థాపకులు రాజశేఖర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జగన్ ఆధ్వర్యంలో పాఠశాలలో 8,9,10 తరగతి విద్యార్థులకు చక్కటి మోటివేషన్‌క్లాస్ ఇచ్చారు. రాజశేఖర్ తండ్రి ఈ పాఠశాలలో గతంలో సైన్స్‌టీచర్‌గా పనిచేశారు. రాజశేఖర్ కూడా తండ్రితోపాటు ఇక్కడే విద్యనభ్యసించారు. తాము చదువుకున్న పాఠశాలకు సేవచేయాలన్న లక్ష్యంతో విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, పరీక్షప్యాడ్స్, పెన్నులు మొదలైన విద్యసామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు. అన్ని వస్తువులను సమకూర్చి ఇచ్చిన రాజశేఖర్ తమచిన్ననాటి గుర్తులను నెమరువేసుకొని అందరూ విద్యలో చక్కగా రాణించి గ్రామానికి, దేశానికి మంచిపేరు తేవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్స్, స్వీట్స్ అందించారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీకాంత్, మురళిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పత్తికొండరాము, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



## బైపాస్‌రోడ్డు బాధితులకు నష్టపరిహారం

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలకేంద్రంలో బైపాస్‌రోడ్డుద్వారా ఇండ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని చేస్తున్న రిలేదీక్షలు శనివారంనాటికి 5వరోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా సిపిఐజిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ బైపాస్‌రోడ్డుద్వారా ఇండ్లు కోల్పోయిన బాధితులకు రూ.50లక్షల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం స్పందించి 500గజాలస్థలంలో ఇంటినిర్మాణంచేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ అచ్చంపేట ఇంచార్జీ పెర్ములగోపాల్, సిపిఐ కల్వకుర్తి ఇంచార్జీ పులిజాల పరుషరాములు, సిపిఎం జిల్లా నాయకులు చింత ఆంజనేయులు, బాల్‌రెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పరుషరాములు, సిపిఐ మండలనాయకులు మద్దినారాయణరెడ్డి, ఏసొరపు అశోక్, బాలయ్య, లింగం, అంజయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.




## పురాతన కట్టడాల క్షేత్ర సందర్శనతోనే చరిత్రపై ఆసక్తి

**ప్రజాపక్షం/బిజినేపల్లి:** పురాతన కట్టబడాలను క్షేత్ర సందర్శన చేస్తేనే చరిత్రపై విద్యార్థి దశలోనే ఆసక్తి పెరుగుతుందని నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య అన్నారు. మండలంలోని నంది వడ్డెమాన్లోని నందీశ్వరాలయం, శనీశ్వరాలయం, తీవ్ర సూర్తుల ఆలయం, లక్ష్మి చెన్నకేశవ ఆలయం వీరభద్రస్వామి ఆలయాలను శనివారం విద్యార్థులతో కలిసి క్షేత్ర సందర్శన చేసి కాకతీయుల చరిత్రను, ప్రిన్సిపాల్ వివరించారు. గోన బుద్ధారెడ్డి, గోన గన్నారెడ్డిల గురించి తెలిపారు. శత్రువు రాజ్యాల దాడి నుంచి ప్రజలకు రాజ్యాన్ని కాపాడుకోవడానికి అప్పటి పాలకులైన రాజులు కోటి నిర్మాణాలు, రక్షణ వలయాలు ఏర్పాటును ప్రత్యేక్షంగా చూపి చరిత్రపై విద్యార్థుల్లో, మక్కువ కల్పించారు. అనంతరం నందీశ్వరాలయం, శనీశ్వరాలయంలో, విద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే బహుల తదియ శనివారం కావడంతో భక్తులు శనీశ్వర స్వామికి తిల తైల ఇతర పూజ సామాగ్రితో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ధర్మ, అధ్యాపక బృందం, ఆలయ చైర్మన్ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకర్, అర్చకులు గవ్వమఠం విశ్వనాథ్ శాస్త్రి, శాంతి కుమార్, ఉమా మహేశ్వర్ సిబ్బంది గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## శ్రీప్రసన్నాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



**ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్:** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ఆదివారం శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో విగ్రహప్రతిష్ఠతోపాటు ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్రనాయకులు కాయితి ఆశాదీప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేకపూజలు నిర్వహిస్తారని గ్రామస్తులు తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సాయం



**ప్రజాపక్షం/ఊర్కొండ :** ఊర్కొండ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికిచెందినపంతులు శ్రీనివాసచారి కుమార్తె వివాహానికి జగినాలపల్లి మాజీసర్పంచ్ తలసాని అనిల్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవిందు, శ్రీనివాస్‌యాదవ్, ప్రకాష్ రెడ్డి, రాజుయాదవ్, బ్రహ్మచారి, హన్మంత్‌రెడ్డి, శివానందయాదవ్, శివ, మహేష్, శ్రవణ్, రాజేష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/పెద్దమందడి:** పెద్దమందడి మండల పరిధిలోని మణిగిల్ల గ్రామంలో శనివారం ఊదరి హన్మం తు ఆకస్మికంగా మరణించారు. మణిగిల్ల ఎం.తిరుపతిరెడ్డి ద్వారా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెంటే స్పందించి రూ. 5వేలు పంపిణీ చేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని మనిగిల్ల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ మద్దిలేటి, మాజీ ఎంపీటీసీ కొండా నర్సింహారెడ్డి, మండ్ల రాములు, గొల్ల చెవ్వ రాములు, ముప్పూరి సురేష్ , నర్సింహారెడ్డి, పెద్ది శివ, సాగర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి , సిఎంఆర్ చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం /పెద్దమందడి :** పెద్దమందడి మండలం పరిధిలోని చిన్నమందడి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో లబ్ధిదారులకు చెక్కులను శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మహానగరి

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/తలకొండపల్లి:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధి లోని వెల్జాల్ గ్రామంలో విజేత పాఠశాలల్లో శనివారం స్వపరిపాలన దినో త్సవ వేడుకలు నిర్వహించారు.పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయు లుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. విద్యార్థుల్లో జిల్లా కలెక్టర్‌గా షమీం సుల్తాన్,డీఈవోగా ఎన్ అక్షర, ఎంఈఓగా పి.పూజ, కరస్పాండెంట్ గా ఎస్.నవ్య,ప్రిన్సిపాల్ గా మున్నవర్ సుల్తానాలు నిర్వర్తిం చారు.మరో 50మంది విద్యార్థులుఉపాధ్యాయులుగా నిర్వర్తించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా నిర్వర్తించిన వారికి బహుమతులు అందజేశారు. విజేత పాఠశాల కరస్పాండెంట్ తిరుమలేష్,ప్రిన్సిపాల్ స్వప్న,తదితరులున్నారు.

## కాలనీ సంక్షేమ సంఘాలతోనే అభివృద్ధి

**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** కాలనీ సంక్షేమ సంఘాలతోనే అభివృద్ధి సాధ్యం అని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం వనస్థలిపురం డివిజన్లోని ప్రశాంత్ నగర్ కాలనీలో కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యాటించారు. కాలనీ వాసుల సూచనల మేరకు ప్రశాంత్ నగర్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కార్పొరేటర్‌కు సూచించారు. కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీ వాసుల అభిప్రాయ మేరకు ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఓపెన్ జిమ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు సిఎం పదవి కట్టబెట్టాలి



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** సిఎం రేవంత్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేసి, బిసిలకు ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది యెర్రా కామేశ్ డిమాండ్ చేశారు. అప్పుడే బిసిల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతుందన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ బిసిలు రాజకీయంగా ఎదిగినప్పుడే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం దక్కుతుందన్నారు. పార్టీ ప్రతినిధులు బి.రాందేజ, రాజేశ్, అభి, భాను, రమణ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుపై నిర్ణయం హర్షదాయకం



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్ల బిల్లుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి డా.రమాదేవి పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం సోమాజిగూడలో వారు మాట్లాడారు.మహిళాఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు షమీమ్, సుల్తానా, రాష్ట్ర కార్యదర్శి మహేంద్ర సాగర్ పాల్గొన్నారు.

## పేదల ఉన్నతికి సేవాలాల్ కృషి



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** సనత్‌నగర్ నియోజకవర్గం అమీర్‌పేట డివిజన్ బాపూనగర్‌లోని సేవాలాల్ మహారాజు గుడిని కాంగ్రెస్ స్థానిక ఇన్‌చార్జి డా.కోట నీలిమ సందర్శించారు. ఆమె మాట్లాడుతూ పేదల ఉన్నతికి పాటుపడిన సేవాతత్పరులు సేవాలాల్అని కొనియాడారు.పార్టీ నేతలు బాలూనాయక్, ప్రతాప్ నాయక్, పిక్కి బాయి, కృష్ణకుమార్ కునాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ చరిత్ర తెలుసుకోవాలి



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** పరిపాలనదక్షుడు, ధర్మరక్షకుడు ఛత్రపతి శివా జీ చరిత్రను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని ఎంఎల్‌ఎ పైడి రాకేశ్‌రెడ్డి సూచించారు. శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ హైందవ రాష్ట్ర స్థాపనే లక్ష్యంగా పోరాడిన మహాయోధులు శివాజీ అని కొనియాడారు. శ్రీచత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషణ్ ప్రతినిధి సి.డి.చౌహన్ మాట్లాడుతూ 19న వంద ప్రాంతాల్లో తమ సంస్థ సభ్యు లు శివాజీ పూజ నిర్వహిస్తున్నదని, ప్రతి సభ్యుడికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు సరిఫికెట్ అందజేస్తామని పేర్కొన్నారు. ఫౌండేషన్ ప్రతినిధులు శివస్వామి, కాశీ విశ్వనాథ్, వెంకటేశ్, విజయ్, రమేశ్ పాల్గొన్నారు.

## నేడు భవన కార్మికుల మహాసభ



**ప్రజాపక్షం/అబ్దులాపూర్‌మెట్:** రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ మహాసభలను విజయంతం చేయాలని సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు.ఈ నెల 16న జూబ్లీహిల్స్ లోటస్ పాండ్ లోని రావినారాయణరెడ్డి ఆడిటోరియంలో జరగనున్న మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఓసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉజ్జని రత్నాకర్ రావు,ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కూమార్ గౌడ్,సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య,ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రదాన కార్యదర్శి పాల్గొననున్నట్లు తెలిపారు.విలేకర్ల సమావేశంలో బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్,ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరిసింగ్ నాయక్,బిఓసి అబ్దులాపూర్‌మెట్ మండల కోశాధికారి మంగళపల్లి రవి, అవుల యాదగిరి తదితరులున్నారు.

## ప్రజల మన్ననలు పొందాలి



**ప్రజాపక్షం/ఎల్‌బినగర్:** ప్రజలకు నాణ్యతమైన మిఠాయిలు అందించి వారి నుంచిమన్ననలు పొందాలని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. శనివారం డివిజన్ లోని వైదేహినగర్ శివాలయం వద్ద నూతనంగా బాలాజీ రామ్‌దేవ్ మిఠాయి బండర్ షాపు యజమాన్యం మునిరామ్ జి, పవన్ జి లతో కలిసి ప్రారంభించారు.కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యతమైన తినుబండాలు అందించాలని యజమాన్యంను కోరారు. కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కిషన్ రావు, శివరామ్, ప్రసాద్, కోటేష్, పార్టీ డివిజన్ వర్కింగ్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు, నాయకులు శ్రీధర్ రావు, మహేందర్‌రెడ్డి, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేయొద్దు

**ప్రజాపక్షం/షాబాద్ :**నరేంద్ర మోడి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని జిల్లా బిజెపి యువ మోర్చా అధికార ప్రతినిధి కూతురు మహేందర్ శనివారం తెలిపారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్రమోడి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు చుక్కలు కనిపిస్తాయనే చర్చ గ్రామాల్లో సాగుతోందన్నారు.

## ఆరాధ్యుడు..సేవాలాల్ మహారాజ్



**ప్రజాపక్షం/ఎల్‌బినగర్:** గిరిజనుల ఆరాధ్య దేవుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ అన్నారు. శనివారం హస్తినాపురంనందనవనం కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో 286 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు గొపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, శివ నాయక్, సచిన్ నాయక్, రవి నాయక్, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

**వనస్థలిపురంలో...** వనస్థలిపురం డివిజన్‌రైతుబజార్ డబల్‌బెడ్‌రూమ్‌లో సేవాలాల్ జయంతి నిర్వహించారు. వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడారు. తుల్జాభవాని అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు పవర్ శివ నాయక్, గోపాల్ నాయక్, నెహ్రూ నాయక్, రవి పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై పోరుకు నిధులు పెంపు

### బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్, నటుడు బాలకృష్ణ




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** చిన్న పిల్లల క్యాన్సర్‌పై పోరాటం చేసేందుకు ఫండ్ రైజ్ చేస్తున్నట్లు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్, నటుడు నందమూరి బాలకృష్ణ తెలిపారు. అందుకోసం బసవతారకం ఆసుపత్రి సిబ్బంది ఒకరోజు జీతం ఇవ్వడం అభినందనీయం అన్నారు. అంతర్జాతీయ చైల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా బసవతారకం ఆస్పత్రిలో శనివారం పీడియాట్రిక్ అంకాలజీ యూనిట్‌తో పాటు పీడియాట్రిక్ అత్యవసర చికిత్స విభాగాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారులకు బాలకృష్ణ కానుకలు అందచేశారు. వారితో కాసేపు సరదాగా ముచ్చటించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ పిల్లలు క్యాన్సర్ బారినపడటం దురదృష్టకరమన్నారు. నానాటికీ పెరుగుతున్న చిన్నారుల క్యాన్సర్ కేసులను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రత్యేక నిధిని ప్రారంభించామన్నారు. దాతలు ఈ నిధికి తోడ్పాటు అందించి, తద్వారా చికిత్స కోసం ఎదురుచూస్తున్న చిన్నారులకు సహాయం అందించాలని బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్‌ను జయించాలంటే మందులతో పాటు మనోధైర్యం చాలా అవసరమన్నారు. ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ 12 పడకలతో ప్రారంభమైన పీడియాట్రిక్ వార్డులు ప్రస్తుతం 200 పడకల స్థాయికి చేరడంలో వైద్యుల కృషి మరువలేనిదన్నారు. చిన్నారులకు క్యాన్సర్ వస్తే మొత్తం కుటుంబం తల్లడిల్లిపోతుందని, అలాంటి వారికి అవసరమైన అత్యాధునిక చికిత్స అందించడంలో హాస్పిటల్ ఎల్లవేళలా ముందంజలో ఉం దన్నారు. సాధారణ కీమోథేరపీ నుండి అత్యాధునిక బిఎంటి సదుపాయం వరకూ హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకోచ్చామన్నారు. సుమారు 200 వందలకు పైగా బిఎంటి చికిత్సలు క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారులకు అందించామని, ఇది దేశంలోనే అత్యధికమని తెలిపారు.ఆస్పత్రివిస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని తుళ్లూరులో మరో 8 నెలల్లో ఆస్పత్రిని ప్రారంభిస్తామని బాలకృష్ణ వెల్లడించారు. పీడియాట్రిక్ ఆంకాలజిస్టు డాక్టర్ వీరేంద్రపాటిల్ మాట్లాడుతూ ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ రోజు ప్రత్యేకతను వివరించారు. హాస్పిటల్‌లో క్యాన్సర్ భాధిత చిన్నారుల కోసం ఎన్నో ప్రత్యేకతలు కూడిన సదుపాయాలను ఏర్పాటు చేశామని, సాధారణ కీమో థెరపీల నుండి అత్యాధునిక బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ చికిత్స వరకూ అందించే ప్రత్యేక వైద్య నిపుణుల బృందంనిరంతరాయం సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జె.ఎస్.ఆర్. ప్రసాద్, ట్రస్టుబోర్డు సభ్యు లు, డాక్టర్ కె. కృష్ణయ్య, సిఇఓ డాక్టర్ టి.ఎస్. రావు, మెడికల్ డైరెక్టర్, డాక్టర్ ఫణి కోటేశ్వర రావు, మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ సెంథిల్ రాజప్ప, పీడియాట్రిక్ ఆంకాలజిస్టులతో పాటు ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది, పారామెడికల్, నర్సింగ్ సిబ్బంది, క్యాన్సర్ చికిత్స పొందుతున్న చిన్నారులు, వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు



**ప్రజాపక్షం/యాచారం :** వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ నరేంధర్‌రెడ్డి అ న్నారు. శనివారం యాచా రం మండల పరిషత్ కార్యాలయంలో త్రాగునీటి ఎద్దడిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపిడిఓ మా ట్లాడుతూ గ్రామాల్లో ఎన్ని బోర్లు పని చేస్తున్నాయి. ప్రజలకు సరిపడ నీటిని అందివ్వగలమా లేదా అనే విషయాలను గ్రామ స్థాయిలోనే పరిశీలించి అందుకు అనుగుణంగా త్రాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ అధికారులు కృషి చేయాలని అన్నారు.అయా గ్రామాల్లో ఉన్న మంచినీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గ్రామాల్లో ఉన్న బోరు బావులను గుర్తించి పని చేసేటట్లు చేయాలని అన్నారు. ఎవైనా రిపేర్లు ఉన్నట్లయితే సరిచేయాలని అదేశించారు. మిషన్ భగీరథ నీటిని అన్ని గృహలకు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఉపాధి హామీ పనులు అన్ని గ్రామాల్లో ప్రారంభం కావాలన్నారు. నర్సరీల షేడ్లను ఏర్పాటు చేయాలని అన్నారు.

**16 నుండి దరఖాస్తుల స్వీకరణ..**

గత సర్వేలో పాల్గొనని వారందరు ఈ నెల 16 నుండి 28 వరకు మండల పరిషత్ కార్యాయలంలో ని ప్రజా పాలన సేవా కేంద్రం ద్వారా ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 వరకు ధరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఒ తెలిపారు. ఆ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కొరారు. ఎఈ అర్ డబ్యూఎస్ ఎఈ, ఉపాధి హామీ పథకం ఎపిఒ, అసిస్టేంట్లు, ఫీల్డ్అసిస్టేంట్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## లంబాడీల అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/యాచారం:** మండల పరిధిలోని నక్కగుట్ట తండా లో బంజరాల అరాధ్య దైవం సంఘ సంస్కర్త జాతీ ఉన్నతికి కృషి చేసిన ఆధ్యాత్మిక మార్గదర్శి సంత్ సేవాలాల్ మహరాజ్ 286 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు మాజీ ఎంపిపి రమావత్త్ జ్యోతిశ్రీనివాస్‌నాయక్ అన్నారు. శనివారం తండాలోని సేవాలాల్ గుడి వద్ద ఘనంగా నివాళ్ళు అర్పించారు. అయన చేసిన సేవలను ఘనంగా కోనియాడారు. లంబాడి వాళ్ళ అభివృద్దికి, అయన చేసి ఎన్నటికి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విస్లావత్ భవ్‌సింగ్, దేవుజానాయక్, రాజునాయక్, నంది నాయక్, భాస్కర్ నాయక్, కేతావత్ మహేశ్, నరేశ్, రమావత్ వినోద్‌కుమార్,చంద్యనాయక్ తదితరులు పాల్గోన్నారు.

## సహకార సంఘాల పదవీకాలం పెంపు హర్షణీయం



**ప్రజాపక్షం/యాచారం :** ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ పరిపతి సంఘాల పదవికాలం మరో ఆరు నెలలు పోడిగించడం ఎంతో హర్శించదగ్గ విషయమని యాచారం మండల సహకార సంఘం చైర్మేన్ తోటిరెడ్డి రాజేంధర్‌రెడ్డి అన్నారు. శనివారం యాచారం మండల కేంద్రంలో అయన మాట్లాడుతూ నేటితో సహకార సంఘాల చైర్మేన్లు, డైరెక్టర్ల పదవి కాలం నేటితో ముగియనుండగా ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని అన్నారు. సహకార సంఘాల బలోపేతానికి తాము విశేషంగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి ఇబ్రహింపట్నం శాసన సభ్యులు, మాజీ శాసన సభ్యులకు నాయకులకు అయన ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.

## సేవాలాల్ మహారాజ్ మార్గం ఆదర్శనీయం



**ప్రజాపక్షం/తలకొండపల్లి :** గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. శనివారం శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో మాజీ జెడ్పిటిసి,మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహా,ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం అని తెలిపారు.తన ఆట పాటలు,రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించారు.బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని ఉప్పల వెంకటేష్ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంఘ నాయకులు, తలకొండపల్లి మండలం సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు జప్లావత్ గోపాల్ నాయక్,మాజీ ఎంపిపి లు నిర్మల శ్రీశైలం గౌడ్,లక్ష్మీదేవి రఘురాములు,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్,దేవుల నాయక్,గిరిజన ఐక్యవేదిక కోఆర్డినేటర్ కొర్ర కృష్ణ నాయక్,పాండు నాయక్వివిధ తండాల గ్రామపంచాయతీ సర్పంచులు,ఎంపిటిసి,సింగిల్ విండో డైరెక్టర్లు,గిరిజన సంఘం నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/తలకొండపల్లి:** ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలంలోని లింగారావుపల్లి గ్రామంలో శనివారం రూ.30లక్షలతో సీసీ రోడ్లు,అండర్ డ్రెయినేజీ అలాగే రామకృష్ణాపురంలో రూ.25లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ కేశవ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,శతాబ్ది అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డిలు శంకుస్థాపన చేశారు. సంఘం అధ్యక్షుడు జోగు రమేష్,రమాదేవి,జగ్గరెడ్డి,శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## మరోకసారి నమోదుకు కుటుంబ సమగ్ర సర్వే

### రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** కుటుంబ సమగ్ర సర్వే సందర్భంగా గతంలో నమోదు చేసుకోని వారికి ఈనెల 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు మరొకసారి నమోదు చేసుకునేందుకు ప్రభుత్వము అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లాలోని ఎంపిడిఒలు,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులతో సమగ్ర కుటుంబ సర్వే నమోదు పై కలెక్టర్ సి.నారాయణ రెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నిర్వహించినప్పుడు ఇంటి వద్ద అందుబాటులో లేని వారు ఇప్పుడు ప్రభుత్వం కల్పించిన మరొక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.ఎంపిడిఒ కార్యాలయంలో ఉదయము 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రజాపాలన కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు.అక్కడికి వెళ్లి వివరాలు తెలియజేసి ఫామ్ లో నమోదు చేసుకోవచ్చని లేదా ఆన్ లైన్ seepcsurvey.cgg.gov.in ద్వారా ఫామ్ డౌన్లోడ్ చేసుకుని దగ్గర లోని ప్రజాపాలన కేంద్రాలకు వెళ్లి తమ కుటుంబ వివరాలను నింపి అక్కడే సిబ్బందికి అందజేయ వచ్చునని అన్నారు. మూడో పద్ధతి టోల్ ఫ్రీ నెంబర్ 04021111111 కు కాల్ చేస్తే ఆ పరిధిలో ఎన్యుమరేటర్ ఇంటి వద్దకే వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వివరించారు.

## ఘనంగా బొమ్మగాని ధర్మభిక్షం జయంతి వేడుకలు







**ప్రజాపక్షం/రంగారెడ్డి:** ప్రజల మనిషి,స్వాతంత్ర సమరయోధులు బొమ్మగాని ధర్మభిక్షం ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కంకణ బద్దులై పనిచేయాలని గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు సుధాకర్ గౌడ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో బొమ్మగాని ధర్మభిక్షం జయంతి భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ),గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మ బిక్షం ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు సుభాన్ గౌడ్ కృష్ణ గౌడ్,మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ సాయి, కిరణ్ గౌడ్,వెంకటేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

**మొయినాబాద్‌లో..** మొయినాబాద్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద బొమ్మగాని ధర్మభిక్షం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర నాయకులు కాసుల సురేందర్ గౌడ్,టిడిపి పార్లమెంటు ఇంచార్జి కాసుల సుభాన్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గీత పనివారాల సంఘం కౌన్సిల్ మెంబర్ ఎం. సుధాకర్ గౌడ్, సిపిఐమండల కార్యదర్శి కె.శ్రీనివాస్, గీత పరివార్ల సంఘం అధ్యక్షులు బాలరాజ్ గౌడ్,సిపిఐ పెద్ద మంగళారం కార్యదర్శి మల్లేష్, రాములు,పాండు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం:** ప్రజల మనిషి,మాజీ ఎంపి బొమ్మగాని ధర్మభిక్షం సేవలు మరువలేనివని గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు పిరాములు కొనియాడారు. శనివారం రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో చెర్వుకట్టపై కామ్రేడ్ బొమ్మగాని ధర్మ భిక్షం జయంతి సంధర్భంగా జిల్లా అధ్యక్షులు పి. రాములు ముఖ్య అతిథులుగా హజరై కామ్రేడ్ బి ధర్మ భిక్షం చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట సమయంలో ధర్మభిక్షం పాల్గొని పేద ప్రజల పక్షాన నిలబడి భూమి భుక్తి పేద ప్రజల విముక్తి కోసం తన ప్రాణాలనుత్యాగంచేసినగొప్ప మహామనిషని అన్నారు. నిజామ్ నవాబుల కాలంలో తుపాకిని ఎక్కు పెట్టి భూస్వాములకు ,నిజామ్ నవాబులకు వ్యతిరేఖంగా ఉద్యమించిన నాయకుడన్నారు. ధర్మభిక్షం ఎర్రా జెండా చేత బట్టి యువత, విద్యార్థి, కార్మిక, కర్షక ,నేత,గీత,హమాలి,రిక్షా,మెడికల్,లారీ వర్కర్స్, హోటల్ కార్మికుల సంఘాలతో పాటు ఎన్నో కార్మిక సంఘాలనుస్థాపించి గ్రామీణ.అసంఘటీత కార్మికుల హక్కుల సాదనకై నిరంతరం ఉద్యమించిన నాయకులని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం చెర్వు కట్టపై కామ్రేడ్ ధర్మ భిక్షం విగ్రహం స్థాపనకు కృషి చేస్తామన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోని గీత కార్మికుల,పేద ప్రజల అభివృద్ధికై పాటుబడుతామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికులుఇసిశేఖర్‌గౌడ్, తాళ్ల మహేష్‌గౌడ్,యాదయ్యగౌడ్,నిరంజన్‌గౌడ్,మాణిక్యం గౌడ్,ఈశ్వరయ్యగౌడ్,శేఖర్‌గౌడ్,తదితరులున్నారు.

# మహానగరి

## కీసరగుట్టకు ప్రత్యేక బస్సులు

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి : మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రాకపోకలకు గాను వివిధ ప్రాంతాల నుండి కీసరగుట్టకు అదనంగా ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నామని ఆర్‌టిసి ఇన్‌చార్జ్ ఇడి రాజశేఖర్ తెలిపారు. కీసరగుట్టలోని రామలింగేశ్వరస్వామి దేవాలయానికి వచ్చే ప్రయాణీకులకు ఏర్పాట్ల విషయమై ఆయన శనివారం కీసరగుట్టను సందర్శించారు. ఈ సందర్భంగా కీసరగుట్టలో ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక బస్‌స్టేషన్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రయాణికుల అవసరమయిన కనీస ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. డిప్యూటి రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ భీమ్ చౌహాన్, డిపో మేనేజర్లు మహేష్ కుమార్, కవిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సాబెర్ అలీని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయన్నారు. అధికారులు దీనిపై విచారణ జరిపి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా ధర్మభిక్షం జయంతి



ప్రజాపక్షం/శామీర్‌పేట : మాజీ ఎంపి, స్వాతంత్ర్య సమరయోధుడు బొమ్మగాని ధర్మభిక్షం జయంతి వేడుకలు శామీర్‌పేట మండల కేంద్రంలోని క్రాంతి భవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సిపిఐ కంట్రోల్ మిషన్ నెంబర్ వెంకటరామిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి డిజి నరేంద్రప్రసాద్, డిజి నాగరాణి, మెరుగు మంజుల, డిజి స్వాతి, డిజి మౌనిఖ, డాక్టర్ స్పందన, అభినందన్, సాయికృప తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను చెల్లించకపోతే చర్యలు



ప్రజాపక్షం/చర్లపల్లి : బకాయిలు పెరిగి పెరిగి పోయేలా ఇంటి పన్నులు చెల్లించని వారిపై దమ్మాయిగూడ పురపాలక సంఘాధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇకపై ఇలంటి వారిని ఉపేక్షించేది లేదని పురపాలక సంఘ మేనేజర్ ఎ. వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం కుందన్‌పల్లిలోని విజయ ప్రభ, ఐశ్వర్యలు తమ కమర్షియల్ నిర్మాణాలకు ఇంటి పన్నులు చెల్లించకుండా నోటీసులకు సైతం స్పదించక పోవటంతో వారి ఇళ్లకు తాళాలు వేసి సీల్ వేసారు.

## నీటిసమస్య రాకుండా అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్ సునీత



ప్రజాపక్షం/మల్కాజిగిరి : రానున్న వేసవి కాలం దృష్ట్యా ఎలాంటి నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ సూచించారు. జిహెచ్‌ఎంసి మల్కాజిగిరి సర్కిల్ ఏఈ దివ్యజ్యోతితో కల్సి శనివారం డివిజన్‌లోని పర్యటించి న్యూ మిర్జాలగూడ దర్గా సమీపంలో కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నాని ఆమె తెలిపారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి



ప్రజాపక్షం/మల్కాజిగిరి : మా ప్రాంతంలో తరచు ఎదుర్కొంటున్న డ్రైనేజి సమస్య పరిష్కరించాలంటూ ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని బిజెఆర్ నగర్ మసీద్ సమీప వాసులు స్థానిక కార్పొరేటర్ ప్రేమ్ కుమార్‌తో మొర పెట్టుకొన్నారు. తరచు మ్యాన్ హోల్స్ పగిలి పోవటం, డ్రైనేజి పైపులు పగిలి పోవటం వల్ల మురికి నీరు వరదల్లా రోడ్లపై పారుతుండటం వల్ల అనారోగ్యాలకు దారి తీస్తోందని వాపోయాచు. మసీద్ కమిటి సభ్యులు వాజిద్ అలీ, రఫిక్ అజ్మత్, లక్కల్, జహిదుద్దీన్, మహబూబ్, ఖబీర్‌లు శనివారం కార్పొరేటర్‌ను కల్సి వినతిపత్రం సమర్పిస్తూ మసీద్‌కు మరో మూడు విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేయాలని కోరారు.

## ప్రజల సహకారంతో శాంతి భద్రతలు



ప్రజాపక్షం/చర్లపల్లి : ప్రజల సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యమని కుషాయిగూడ నూతన ఇనస్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన భాస్కరరెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్, రాష్ట్ర ఓబిసి కన్వీనర్ మేదరి రామలింగం, కాంగ్రెస్ నేతలు సింగం కిరణ్, మోహన్, శ్రీకాంత్, ఆంజనేయులు ఆయనతో పాటు బదిలీపై వచ్చిన ఎస్సై వెంకన్నలను కల్సి శాలువాతో సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఇనస్పెక్టర్ మాట్లాడుతూ చట్ట ప్రకారం బాధితులకు సత్వర న్యాయాన్ని అందించేందుకు అన్ని విధాలా సహకరిస్తానని, అదే విధంగా చట్ట వ్యతిరేక శక్తులపై కఠినంగా వ్యవహరిస్తానని ఆయన అన్నారు.

## సహకార సంఘాల పదవీకాలం పొడిగింపుపై హర్షం

ప్రజాపక్షం/తాండూరు: సహకార సంఘాల పదవీ కాలాన్ని మరో ఆరు మాసాలు పొడగింపుపై తాండూరు నేతలు హర్షం వ్యక్తం పర్చారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో తాండూరు ఎంఎల్ఎ మనోహర్‌రెడ్డికి డిసిసిబి వైస్ చైర్మన్ రవిందర్‌గౌడ్, సహకారం చైర్మ సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ జడ్పీటిసి శ్రీనవాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్‌లు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ముందుగా ఎంఎల్ఎకు పుష్పగుచ్చాన్న అందజేసిన ధ్యవాదాలు తెలిపారు.

# రేకుల షెడ్లకు రూ.20వేల ఇంటిపన్ను..

**కట్టకపోతే విద్యుత్ కనెక్షన్ కట్...**
**మెడలు వంచి పన్నులు వసూళ్లు చేస్తున్న వైనం**
**లబోదిబోమంటున్న మురికివాడల ప్రజలు**



ప్రజాపక్షం/నిజాంపేట్ : కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ప్రజల పాలిట నిజాంపేట్ కార్పొరేషన్ అధికారులు గుదిబండలా మారుతున్నారు. చాలీ చాలని జీతాలు, కూలీ డబ్బులతో రేకుల ఇంట్లో జీవనం సాగిస్తుంటే వేలాది రూపాయల ఇంటి పన్నులను విధించి తక్షణమే కట్టాలని, లేదంటే విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తామంటూ కార్పొరేషన్ అధికారులు తిరుగుతున్నారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి, రాజీవ్ గాంధీ నగర్ డివిజన్ 15, 16లలో అధికంగా నిరుపేద ప్రజలు నివసిస్తుంటారు. ఎనబై, అరవై గజాల స్థలాలలో రేకుల ఇళ్లను నిర్మించుకుని, కూలీ, నాలీ చేసుకుని జీవనం సాగిస్తుంటారు. కార్పొరేషన్ వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు ఇంటింటికి తిరుగుతూ ఇంటి పన్నులను వసూళ్లు చేస్తున్నారు. కాగా ఇంటి బిల్లులు ఏకంగా ఇరవై, ఇరవై ఐదు వేలు కట్టాలని అధికారులు హుకుం జారీ చేయడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. మేముండేది రేకుల షెడ్లలాంటి ఇండ్లు, అది కూడా అరవై, ఎనబై గజాల స్థలాలలో కట్టుకుని ఉంటున్నాం. వాటికి వేలాది రూపాయల ఇంటి పన్నులను విధిస్తే ఎలా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎనబై, అరవై గజాల స్థలంలో రేకుల ఇళ్లకు వేలాది రూపాయల ఇంటి పన్నుని విధించడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాయా కష్టం చేసి పూట గడవడమే కష్టంగా ఉన్నా ఈ రోజుల్లో వేలాది రూపాయల ఇంటి పన్నులను విధించడంపై మండిపడుతున్నారు. ప్రభు త్వం, కార్పొరేషన్ అధికారులు స్పందించి రేకుల ఇళ్లకు, మురికివాడల ప్రజలపై కనికరించి ఇంటి పన్ను తగ్గించాలని రాజీవ్‌గాంధీ నగర్‌వాసులు కోరుతున్నారు.

**కట్టాల్సిందే.. లేదంటే కరెంట్ కట్**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ 15, 16 బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్‌లో వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు విద్యుత్ శాఖకు చెందిన సిబ్బందితో కలిసి ఇంటి పన్నుల వసూళ్ల కార్యక్రమాన్ని చేపట్టారు. అరవై, ఎనబై గజాల స్థలంలో రేకుల ఇళ్లు ఉండే వారికి ఏకంగా ఇరవై, ఇరవై ఐదు వేల చొప్పున ఇంటి పన్ను వచ్చిందని తక్షణమే కట్టాలని అధికారులు హుకూం జారీ చేస్తున్నారు. లేదంటే విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇంటి పన్ను కట్టాలని నోటి మాటలు తప్పా బిల్లు ఇవ్వడం లేదని స్థానికులు చెబుతున్నారు. విద్యుత్ శాఖకు, కార్పొరేషన్ అధికారులకు సంబంధం లేదు. కానీ కార్పొరేషన్ అధికారులు, విద్యుత్ సిబ్బందిని వెంటపెట్టుకుని ఇంటి పన్ను కట్టాలని, లేని పక్షంలో విద్యుత్ కనెక్షన్‌ని తొలగిస్తామని బెదిరింపులకు గురిచేయడం చర్చనీయాంశంగా మారింది. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నల్సార్‌లో ఎంకెబిఎసి సెంటర్ ప్రారంభం

ప్రజాపక్షం/శామీర్‌పేట : శామీర్‌పేట మండల కేంద్రంలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో మిలోన్ కె అర్బిట్రేషన్ సెంటర్(ఎంకెబిఎసి) ను శనివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎంకెబిఎసి చైర్ పర్సన్‌గా పనిచేస్తున్న జస్టిస్ రోహింటాన్ ఫాలినారిమన్ (భారత సుప్రీం కోర్టు మాజి న్యాయమూర్తి) ప్రసంగించారు. నల్సార్ వైస్ చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావు మాట్లాడుతూ మిలోన్ కె బెనర్జి సెంటర్ ఫర్ అర్బిట్రేషన్ లా, అర్బిట్రేషన్ చట్టం మరియు అభ్యాసాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అంకితమైన ఒక ప్రధాన పరిశోధన శిక్షణ బోధన కేంద్రంగా ఉండబోతుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌషుమి బట్టాచార్య, ప్రొఫెసర్ రావు, సీనియర్ న్యాయవాది రితిన్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.




## బోరంపేట్ సబ్‌స్టేషన్ పరిశీలన

ప్రజాపక్షం/దుండిగల్ : బోరంపేట్ 220కే.వి ఇంధన శాఖను ప్రిన్సిపల్ సెక్రటరీ ఐఏఎస్ సందీప్ కుమార్ సుల్తానీయ శనివారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశానుసారంగా బోరంపేట్ సబ్ స్టేషన్ ను సందర్శించడం జరిగిందన్నారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో బోరంపేట్ 220కే.వి సబ్ స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుందని, 212.20 కోట్లతో సబ్ స్టేషన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ వేసవి కాలంలో దాదాపు 17,000 మెగా వాట్ల అందించడానికి ట్రాన్స్మిషన్, డిస్ట్రిబ్యూషన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కృష్ణ భాస్కర్, జగత్ రెడ్డి ట్రాన్స్మిషన్ సిఈఎస్, ఎస్ఇఎస్,డిఈ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు..



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం



ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి : లక్ష్య సాధన కోసం పట్టుదలతో చదివి తమ ఉజ్వల భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు ఉద్బోధించారు. శనివారం కీసర మండలంలోని బోగారం గ్రామంలోని మేడ్చల్, ఖైరతాబాద్, అంబర్‌పేటలకు కలిపి నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ (బాలుర) పాఠశాల, జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు ఏ విధంగా సిద్ధమయ్యారని, ఆ తర్వాత ఇంటర్‌లో ఏ గ్రూపు తీసుకొంటారని, లక్ష్యమేమిటని అడిగి వారిలో ఉత్సాహాన్ని నింపారు. మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో పోటీ పడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం భోజనశాల, వంటశాలలను పరిశీలించారు. వంటలకు అవసరమైన కూరగాయలు, బియ్యంలాంటి వస్తువులను భద్రపరుస్తున్న తీరు పరిశీలించారు. ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాలను వడ్డించాలని ఆదేశించారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని ఆదేశించారు. పాఠశాల, కళాశాలల్లో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, ఏయే గ్రూపులు ఇంటర్‌లో కొనసాగుతున్నాయని అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఫస్ట్ ఫేజ్ జెఇఇలో 86 శాతం మార్కులు సాధించిన విద్యార్థి కె.తరుణ్‌ను కలెక్టర్ గౌతం అభినందించారు. ఆ విద్యార్థికి అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందించి మరింత ప్రోత్సహించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, కీసర తహసీల్దార్ అశోక్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కేశవ తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యామ్నాయ రహదారి భూ పరిశీలన**

జోనోం వ్యాలీ ప్రధాన రహదారి నుండి తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పార్కుకు ప్రత్యామ్నాయ రహదారి కోసం భూసేకరణ నిమిత్తం కలెక్టర్ గౌతం శనివారం క్షేత్రస్థాయి భూ పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మురాహరిపల్లి గ్రామస్తుల అభిప్రాయాలను అడిగి తెల్సుకొన్నారు. కలెక్టర్‌తో పాటు ఆర్డీఓ వెంకట్ ఉపేందర్‌రెడ్డి, శామీర్‌పేట మండల రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో వైభవంగా వేణుగోపాల స్వామి జాతర

ప్రజాపక్షం/ నిజాంపేట్ : కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి జాతర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ శ్రీ వేణుగోపాల స్వామి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్, బల్వంత్ రెడ్డి, కూన రాంచందర్, లింగం గౌడ్, శివరాజ్, శ్రీరాములు గౌడ్, ప్రతాప్ యాదవ్, రాంచంద్ర ముదిరాజ్, కృష్ణస్వామి, శ్రీనివాస్, బలరాం పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహరాజ్ గొప్ప సంఘసంస్కర్త




ప్రజాపక్షం/దుండిగల్ : సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజా భోగ్ బండర్ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, మాజీ కౌన్సిలర్లు శంబిపూర్ కృష్ణ, కోర శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకట్ రామ్‌రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్, యాదగిరి, అగ్రికల్చర్ ఆఫీసర్ తులసి, డిస్ట్రిక్ట్ హెచ్‌డబ్ల్యుఓ కౌన్సిలర్లు జక్కుల కృష్ణయాదవ్, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, పాక్స్ డైరెక్టర్ మోహన్ నాయక్, కార్బరి హాజీనాయక్, అమర్ సింగ్‌నాయక్, ప్రవీణ్ నాయక్, ప్రేమ్‌సింగ్‌నాయక్, రాజేష్‌నాయక్, హనుమంతునాయక్, శివనాయక్ రామరాజు, వెంకటేష్, దశరథ్ నాయక్, యాదగిరినాయక్, నగేష్ నాయక్, విజయ్ నాయక్, శాంత ప్రసాద్‌నాయక్, రెడ్డి నాయక్, విజయ్ నాయక్, కుమార్‌నాయక్, అనిల్‌నాయక్ పాల్గొన్నారు.

**శామీర్‌పేట** : మూడుచింతలపల్లి మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో డిసిఎంఎస వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, జాం రవి, లక్ష్మారెడ్డి, రాములునాయక్, బావుసింగ్, మహేష్‌నాయక్, సుధాకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**తాండూరు:** తాండూరు పట్టణంలో శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని చించోల్లి మార్గం బాలాజీ ఆసుపత్రి ముందు ఉన్న సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి తాండూరు ఎంఎల్ఎ మనోహర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, ప్రభాకర్‌గౌడ్, బీంసింగ్, రాజ్‌కుమార్, రమేష్‌కుమార్, కృష్ణముదిరాజ్, అంతారం లలిత బంటారం బద్రేశ్వర్, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

**పెద్దేముల్ :** శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ గొప్ప సంస్కర్తనని, ఆయన అడుగుజాడలలో గిరిజన యువతి యువకులు నడుచుకోవాలని తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పెద్దేముల్ మండల పరిధి జయరాంతాండలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలకు ఎంఎల్ఎ, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌లు హాజరైయ్యారు. సేవాలాల్ చిత్రటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ ఉమశంకర్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, బంజార నాయకులు టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మాజీ సర్పంచ్ బాబుసింగ్, రమేష్ రాథోడ్, ఉప్పరి మల్లేశం, జితేందర్‌రెడ్డి, ఎ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లొంక నర్సిములు, మహిళ అధ్యక్షురాలు శోభరాణి, మండల పార్టీ అధ్యక్షులు గోపాల్,పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్ :** బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు శనివారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఘనపూర్ గ్రామ పరిధిలోని పకీర్ తండాలో శ్రీ జగదాంబ దేవి సహిత సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఘనంగా జరుపుకున్నారు. వేముల మహేష్ గౌడ్, నానావత్ రూప్ సింగ్ నాయక్, నానావత్ సురేష్ నాయక్, నానావత్ శివాజీ నాయక్, ఆలయ పూజారి రామావత్ సింగ్ నాయక్,వడ్త్యా చాంది, రామావత్ రాణి, వడ్త్యాజగన్, అశోక్, బానోత్ దేవేందర్ నాయక్, సేరేష్ నాయక్, కిషోర్ నాయక్, బానోత్ శివరాజ్ నాయక్, వడ్త్యా చిట్టీబాబు నాయక్, మాలోత్ సేరేష్ నాయక్, బానోత్ కార్తీక్ నాయక్ పాల్గొన్నారు.

**నవాబుపేట్ :** లంబాడీల ఆరాధ్య దేవుడు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని నవాబ్ పేట్ మండలం కేశపల్లి తండాలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని సంత్ సేవాలాల్ మహారాజ్ కి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ, బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ చూపిన ఆదర్శమార్గంలో మానవ శ్రేయస్సు కోసం మనందరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చేర్మెన్ రాథోడ్ గీతాసింగ్, పిఏసిఎస్ చేర్మెన్ పోలీస్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**దోమ :** పూడుర్ మండల కేంద్రంలో బంజార ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మల్లేష్ పటేల్, శ్రీశైలం, పాండు, సుభాన్, మహేష్, రాజునాయక్, శారద బాయి ,మున్ని బాయి, రమణిబాయి, సితమ్మ, మౌనిక ,హరిక అనూష డిక్య నాయక్ , దనేష్ నాయక్ పాల్గొన్నారు.

**కోట్‌పల్లి :**బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ జయంతిని మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం సమీపం వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాలలను వేసి నివాళ్ళర్పించారు. నర్సింగ్ నాయక్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు అంజయ్య, మాజీ మత్స్య శాఖ అధ్యక్షులు బందెయ్య, శివనందం, రాము నాయక్, రమేష్ నాయక్, భీం సింగ్ పాల్గొన్నారు.











